ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 21.03.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించి భారత్ కొత్త శిఖరాలను చేరుకుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు
2. 2025-26 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందని, ప్రతి రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేదిగా ఉందని BRS ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.
3. నియోజకవర్గాల పునర్విభజనపై రేపు చెన్నైలోజరిగే సమావేశానికి తెలంగాణ నుంచి కాంగ్రెస్ , బీఆర్ఎస్ ప్రతినిధులు హాజరవుతారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ఈ రోజు ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

-------------------------

**బొగ్గు -కిషన్ రెడ్డి**

ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించి భారత్ కొత్త శిఖరాలను చేరుకుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. సరికొత్త

సాంకేతికతలు, సమర్థ పద్ధతులు ఉపయోగించి ఉత్పత్తిని పెంచామని తెలిపారు. అదే సమయంలో స్థిరమైన, బాధ్యతాయుతమైన గనుల నిర్వహణపై కూడా ద్రుష్టిసారించామని చెప్పారు. దేశంలో పెరుగుతున్న విద్యుత్తు అవసరాలు, ఆర్థికాభివృద్ధి కోసం ఇది కీలకమైన సాధనంగా మారిందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశంలో విద్యుత్తు రంగంలో భారత్ ప్రపంచ శక్తిగా మారే దిశలో పయణిస్తోందని అన్నారు.

**(పీఎస్)**

------------------------------

**అసెంబ్లీ చర్చ:**

2025-26 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందని, ప్రతి రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేదిగా ఉందనీ మాజీ ఆర్థిక మంత్రి, BRS సభ్యులు హరీష్ రావు విమర్శించారు. శాసనసభ లో 2025-26 వార్షిక బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ, ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. ఎన్నికల ముందు సంస్కరణలు అమలుచేస్తామని ప్రజలకు వాగ్దానాలు చేసి, ఇప్పుడు వాటిని విస్మరించారని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రైతుల పంట రుణమాఫీ, రైతు బంధు కార్యక్రమాలు, ఏ ఒక్క గ్రామం లో పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. గత ఏడాది బడ్జెట్ 2 లక్షల 91 వేల కోట్లు బడ్జెట్ ను ప్రతిపాదించిన ప్రభుత్వం, సవరించిన బడ్జెట్ పేరుతో భారీగా కుదించిందని అన్నారు. హైదరాబాద్ -ట్రిపుల్ R ప్రాజెక్టు భూసేకరణకు భారీ గా నిధులు

ఇచ్చినట్లు చెప్పారని, అయితే ఒక్క ఎకరా కూడా సేకరించలేదని ఆరోపించారు. పంటల బోనస్, ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయిలు, RTC ని ప్రభుత్వంలో విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు వంటి పలు హామీల ఊసే ప్రభుత్వం చేయలేదని గుర్తుచేశారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే రాష్ట్ర ఆదాయం గత ఏడాదిగా తగ్గిందనీ, GST వృద్ధి రేటు అత్యంత తక్కువగా నమోదైందని ఆరోపించారు.

**(Soundbyte-Harish)**

**MSL**

----------------------

**అసెంబ్లీ చర్చ-కాంగ్రెసు:**

రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా, బడుగు బలహీన వర్గాలకు మేలు చేసేదిగా ఉందని కాంగ్రెస్ సభ్యులు బలూ నాయిక్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు మూలం అయిన నిధులు, నీళ్ళు, నియామకాల ఆకాంక్షలను గత ప్రభుత్వం అవహేళన చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వార్షిక బడ్జెట్ ఉందన్నారు. అది భవిష్యత్ తెలంగాణ కు బలపైనా పునాదిగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే పదేళ్ళలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అవసరం అయిన దార్శనికతను ఈ బడ్జెట్ ప్రతి ఫలించిందనీ బాలూ నాయిక్ చెప్పారు.

**MSL**

---------------------

**డీలిమిటేషన్**

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై రేపు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే పార్టీ ఆధ్వర్యంలో చెన్నైలో జరిగే బీజేపీ యేతర రాష్ట్రాల నాయకుల సమావేశం జరగనుంది. ఈ సమావేశాని రాష్ట్రం నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ  ప్రతినిధులు హాజరుకానున్నారు. నియోజకవర్గాల పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**(డెస్క్)**

---------------------

**రోడ్లు-మంత్రి కోమటిరెడ్డి**

గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ సుంకాలు విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ రోజు శాసన సభలో తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో మాత్రమే పూర్తి స్థాయిలో రోడ్లు వేశారని, ఇందుకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని విమర్శించారు.

(డెస్క్)

------------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు-నిరసన**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ నినాదాలు చేశారు. 15 నెలల వ్యవధిలోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రం సున్నా అని విమర్శించారు.

(డెస్క్)

----------------------

**విద్యుత్:**

రాష్ట్రంలో ఈ ఏడాది విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదన లేదని రాష్ట్ర సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ-TGSPDCL సీఎండీ ముషారఫ్ ఫరూఖి తెలిపారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి అధ్యక్షులు Dr జస్టిస్ D నాగార్జున్ అధ్యక్షతన -

TGSPDCL, ఆదాయం, రిటైల్ సరఫరా, రాయితీ లాంటి అంశాల ప్రతిపాదనలపై ఈ రోజు బహిరంగ విచారణ మొదలైంది. హైదరాబాద్ లోని విద్యుత్ నియంత్రణ భవన్ లో జరుగుతున్న బహిరంగ విచారణకు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ముషారఫ్ ఫరూఖి, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదన లేదని CMD కమిషన్ కు తెలియజేశారు. ఆదాయ అంతరం 9 వేల 758 కోట్ల రూపాయిలుగా ఉందని, ఈ అంతరాన్ని ప్రభుత్వమే రాయితీల రూపంలో భర్తీ చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు.

**(MSL)**

-----------------------------

**రోడ్డు ప్రమాదాలు-నల్లగొండ కలెక్టర్**

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి నిర్లక్ష్యం, అలాగే రోడ్లపై సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల విలువైన ప్రాణాలు పోతున్నాయని అన్నారు.

**(పిటీసీ, నల్లగొండ జిల్లా)**

------------------

**ప్రమాదం**

మహబూబాబాద్ జిల్లాలో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంతో ఒకరు మ్రుతి చెందగా.. మరో 17 మంది వ్యవసాయ కూలీలు గాయపడ్డారు. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామం నుంచి మరిపెడలో మిర్చి తోటకు కూలీలతో వెళుతున్న ఆటోను నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజి సమీపంలో లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

**(మహబూబాబాద్ జిల్లా,పి.టి.సి.)**

-----------------------------

**పదో తరగతి పరీక్షలు**

రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ఈ రోజు ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు భాష పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాలలోపు వచ్చిన విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 9 వేల 403 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వారి కోసం మొత్తం 2 వేల 650 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**(డెస్క్)**

---------------------

**జిల్లాల్లో -పదో తరగతి పరీక్షలు**

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు 79 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 36 కేంద్రాలలో 6 వేల 421 మంది విద్యార్థులకు గాను ఈ రోజు 119 మంది గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తెలియజేశారు. వనపర్తి జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ జా అన్నారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 18 వేల 825 మంది విద్యార్థులకు 105 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లాలో 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు

**పీటీసీలు**

---------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో నేడు, రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన వర్షాలు కూడా పడొచ్చని పేర్కొంది.

**(డెస్క్)**

-------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి ఈ సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

------------------